482) గుండక్రియ

ప॥ తానే తెలియుగాక తలచగ నెట్టువచ్చు। నానాగతుల తననాటకపుమాయ॥

చ॥ అట్టె యేబదియైనయక్షరాలలోనట। తిట్టులట నొకకొన్ని దీవెనలట।
మట్టుతో వేదములట మంత్రములట కొన్ని। యిట్టివి చిక్కులు భూమి నికనెన్ని గలవో॥

చ॥ కదిసిన యఱువదిగడియలలోనట। పొదలు నడకలట భోగములటా।
నిదురట వొకకొంత నేరుపులు కొన్నియట। యెదుట చూడగ జూడ నిక నెన్ని గలవో॥

చ॥ రేవగలు కన్నులివి రెంటిలోనేయట। దైవము జీవులలోనే తానకమట।
శ్రీవేంకటాద్రిమీద జెలగి యా(గెనా) తడే యట। యేవంక నీచేతలు యిక నెన్నిగలవో॥